(రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్) పొందే విధానం మొదలైన ముఖ్య వివరాలు ఈ పత్రికలో లభిస్తాయి.

## సమోదు ధృవపత్రం (రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్)

రిజిస్ట్రేషన్‌కు అవసరమైన సమస్త వివరాలు సమర్పించిన రకాల దరఖాస్తులను రిజిస్ట్రార్ పరిశీలించి, ఆమోదించి ధృవపత్రం జారీచేస్తారు. ఇంత వరకు ప్రాధికారిక సంస్థ వివిధ పంటలకు/రకాలకు సంబంధించి మొత్తం 305 ధృవపత్రాలను జారీ చేసింది. వీటిలో కొత్త రకాలు, 10 వాడుకలో ఉన్నరకాలు (విత్తనచట్టం, 1966 కు అనుగుణంగా) - 292, రైతు రకాలు - 3 ఉన్నాయి. ఈ ధృవపత్రం 9 సంవత్సరముల కాలపరిమితి కలిగి వుంటుంది. (వృక్ష జాతులు / తీగ జాతులకి 6 సంవత్సరముల కాలపరిమితి మాత్రమే ఉంటుంది). ఈ సమయం తరువాత మరలా వార్షిక రుసుము, రెన్యూవల్ రుసుము చెల్లించి కాలవ్యవధి పెంచుకోవచ్చు. అయితే, మొత్తం కాలపరిమితి గరిష్ఠంగా వృక్ష మరియు తీగ రకాలకు - ముందు రిజిస్ట్రేషన్ చేసిన నాటి నుండి 18 సంవత్సరాలుగా మిగిలిన రకాలకు 15 సంవత్సరములుగా నిర్ణయించబడింది. ఈ గరిష్ఠ కాలపరిమితిని పెంచే వీలు లేదు. ప్రాధికారిక సంస్థ, సెప్టెంబర్ 2011 నాటికి 3320 దరఖాస్తులను వివిధ వర్గాల నుండి పరిశీలనకు స్వీకరించింది.

## మొక్కరకాల వివరాలు తెలిపే జాతీయస్థాయి రిజిస్టర్

నమోదు చేయబడిన మొక్క రకాల సమగ్ర వివరాలతో ఒక జాతీయ స్థాయి పుస్తకం ప్రధాన కార్యాలయంలో ఉంచబడింది. ఈ పుస్తకంలో నమోదు కాబడ్డ రకాల వివరాలు, అంటే పేర్లు, వాటి ప్రవర్ధన శాస్త్ర వేత్తల / రైతుల / యజమానుల పేర్లు, చిరునామాలు, ఆ రకపు విశిష్ట లక్షణాలు సమగ్రంగా ఉంటాయి.

## జాతీయ జన్యు బ్యాంక్ : (నేషనల్ జీన్ బ్యాంక్)

ప్రాధికార సంస్థ తమవద్ద రిజిస్టర్ కాబడిన రకాల యొక్క విత్తనాలు, మాతృక విత్తనాలు (పేరెంటల్ లైన్స్) భద్రపరిచేందుకు జాతీయ జన్యు బ్యాంక్‌ను నెలకొల్పింది. ఇక్కడ 5°C అల్ప ఉష్ణోగ్రత వద్ద ఈ విత్తనాలను రిజిస్ట్రేషన్ కాలపరిమితి ఉన్నంత కాలం నిలువ చేసే సదుపాయం ఉంది. అవసరమైతే వీటి నుండి తిరిగి విత్తనాలు ఉత్పత్తి చేసి మరలా భద్ర పరుచుకోవచ్చు. కానీ దీనికి అవసరమయ్యే ఖర్చు యజమానులు భరించాలి. ఏదైనా వివాదం ఏర్పడినప్పుడు వాటి పరిష్కారానికి అవసరమైతే ఈ విత్తనాలను ఉపయోగిస్తారు. అలాగే, అత్యవసర సమయాలలో తప్పనిసరి అనుమతి పత్రం జారీ చేయవలసిన ప్రత్యేక పరిస్థితులలో ఈ విత్తనాలు వినియోగించవచ్చు. అంతేగాక, ఈ బ్యాంక్‌లో భద్రపరచిన విత్తనాలను సరిపోల్చిచూసే అవకాశం ఉండటంతో ఎవరూ చట్టవ్యతిరేకంగా వాణిజ్యపరంగా వినియోగించలేరు. రిజిస్ట్రేషన్ కాలపరిమితి పూర్తి అయిన తరువాత, ఈ విత్తనాలు చట్టరీత్యా జన ప్రవంతి (పబ్లిక్ డొమైన్)కి చెందుతాయి.

## జాతీయ జన్యు నిధి (నేషనల్ జీన్ ఫండ్)

- ప్రాధికార సంస్థ జాతీయ స్థాయిలో జన్యు నిధిని ఏర్పాటు చేసింది. ఈ నిధికి కావల్సిన విరాళాలు ఈ క్రింది వారి నుండి సేకరిస్తారు.
- ప్రాధికార సంస్థ సూచించిన విధానంలో లాభాలను పంచుకొనే పద్ధతిలో ప్రవర్ధక శాస్త్ర వేత్తల నుండి
- రాయల్టీ రూపంలో వార్షిక రుసుము వసూలు ద్వారా
- ప్రవర్ధన శాస్త్రవేత్తలు చెల్లించే ముందస్తు నష్ట పరిహార ధరావత్తు ద్వారా
- జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, సంఘాలు ఇచ్చే విరాళాల ద్వారా

## జన్యు నిధి వినియోగం

- లాభాలను పంచుకొనే విధానంలో చెల్లింపులకు
- రైతులకు / రైతు సమూహాలకు నష్ట పరిహారం చెల్లింపులకు
- జీవ ద్రవ్యాలు (జెర్మ్‌ప్లాసం) ప్రత్యేక ఉష్ణోగ్రతల వద్ద భద్రపరచడానికి అయ్యే ఖర్చు
- లాభాలను పంచుకొనే విధానంలో కొత్త పథకాల రూపకల్పనకయ్యే ఖర్చు

## లాభాలను పంచుకొనే పద్ధతి

లాభాలను పంచుకొనే పద్ధతి అనేది రైతు హక్కుల చట్టంలో అత్యంత ప్రాధాన్యత కలది. సెక్షన్ 26 ప్రకారం, కొత్త రకపు వృద్ధి ప్రక్రియలో తమ భాగస్వామ్యం ఉందని భావిస్తే లాభాలను పంచకొనే వీలు భారత పౌరులకు, సంస్థలకు, ప్రభుత్వేతర సంస్థలకు కలదు. ఈ ప్రక్రియలో ఉపయోగించే జీవ ద్రవ్య వినియోగ పరిమాణం, వినియోగ విధానం, ఇంకా ఆ రకానికి వాణిజ్యపరంగా వినియోగం, మార్కెట్‌లో వినిమయం (డిమాండ్)ని బట్టి ప్రవర్ధన శాస్త్ర వేత్త జాతీయ జన్యు నిధిలో తగిన సొమ్మును ముందస్తుగా జమచేస్తారు. ఆ సొమ్మును హక్కుదారుకు జాతీయ జన్యు నిధి నుండి అందిస్తారు. ఇటువంటి వివరాలు ప్రాధికార సంస్థ తన పత్రికలో ప్రచురిస్తుంది.

## సమాజ హక్కులు :

- చట్ట ప్రకారం నమోదు కాబడిన రకాల ఉత్పన్నం, వికాసం కొరకు పాలు పంచుకున్న గ్రామం లేదా జన సమూహం కూడా పరిహారం కోరే వీలుంది.
- భారత దేశంలో ఉండే ఎవరైనా వ్యక్తి / వ్యక్తులు / ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు / గ్రామం తరపున / ప్రాంతీయ సమాజం తరపున ఎవ్వరైనా కొత్త రకం వృద్ధిలో పాలు పంచుకుంటే వారు కూడా పరిహారం కోరవచ్చు.

## సాంప్రదాయ దేశాలు

ఏ దేశమైతే భారత దేశానికి సమ్మతమైన అంతర్జాతీయ సాంప్రదాయాలకు అనుగుణంగా మొక్క రకాల పరిరక్షణకు అంగీకరిస్తుందో (లేదా) ఏ దేశమైతే మొక్క రకాల పరిరక్షణచట్టం కలిగివుండి, దాని ప్రకారం భారతదేశంతో ఒప్పందం చేసుకొని ప్రవర్ధన హక్కులు రెండు దేశాల ప్రజలకు అందజేస్తుందో. అటువంటి దేశాలను సాంప్రదాయ దేశాలంటారు.

ఎవరైనా భారతదేశంలో ఏదైనా రకాన్ని రిజిస్ట్రేషన్ కై పంపించినచో, ఆ రకం సాంప్రదాయ దేశంలో రిజిస్టర్ కాబడిన 12 నెలల లోపునే ఇక్కడ కూడా రిజిస్టర్ చేయబడాలి. అటువంటి రకమునకు, ఇక్కడ చట్ట ప్రకారం నమోదు (రిజిస్ట్రేషన్) చేయబడినా, అది సంప్రదాయ దేశంలో ఏ తేదీన రిజిస్టర్ కాబడిందో, ఆ తేదీనే ఇక్కడ కూడా పరిగణనలోకి తీసుకొంటారు.

## మొక్కరకాలు పరిరక్షణపై పునర్విచారణజరిపే ట్రిబ్యునల్

ప్రాధికార సంస్థ "మొక్క రకాల పరిరక్షణపై పునర్విచారణకొరకు ట్రిబ్యునల్" ఏర్పాటుకు అవకాశం కల్పించింది. రిజిస్ట్రార్ తీసుకొన్న నిర్ణయాలు, ఆదేశాలు ఒక ప్రతినిధిగా, అనుమతి పత్రం ఉన్న వారిగా ట్రిబ్యునల్ ద్వారా పునర్విచారణకోరవచ్చు. ఇదే కాక ప్రాధికార సంస్థ తీసుకొన్న నిర్ణయాలు - లాభాలను పంచుకొనే విధానం, తప్పనిసరి లైసెన్సింగ్ విధానం, నష్ట పరిహారం చెల్లింపులపై అభ్యంతరాలున్న ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ట్రిబ్యునల్ అధికార ప్రతినిధిని తులనాత్మకంగా నియంత్రించేందుకు మేధో సంపత్తి పునర్విచారణబోర్డ్ (IPAB) ఉండటంతో ఇది పూర్తి పారదర్శకతకు అవకాశం కల్పిస్తుంది. ట్రిబ్యునల్ తీర్పు అసంగీకారం అయితే హైకోర్ట్‌ను ఆశ్రయించవచ్చు. ట్రిబ్యునల్ సాధారణంగా ఒక సంవత్సరంలోపు తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది.


**పూర్తి వివరాలకు సంప్రదించవలసిన చిరునామా**

**మొక్క రకాల పరిరక్షణ మరియు**
**రైతు హక్కుల ప్రాధికార సంస్థ**

**Protection of Plant Varieties and**
**Farmers' Rights Authority**

ఎస్-2, ఎ బ్లాక్, ఎన్ఎఎస్‌సి కాంప్లెక్స్,
దేవ్ ప్రకాష్ శాస్త్రి మార్గ్, న్యూ ఢిల్లీ - 110012
ఫోన్ : 011-25843315, 25840777, 25843808
ఫ్యాక్స్ : 011-25840478
వెబ్‌సైట్ : www.plantauthority.gov.in
ఇ-మెయిల్ : ppvfra-agri@nic.in



తెలుగు అనువాదం : జాతీయ జొన్న పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.
[illegible]



First print 500 copies - Jan 2012
Brochure : PPVFRA/DSR/TELUGU/1


# మొక్క రకాల పరిరక్షణ
మరియు
# రైతు హక్కుల ప్రాధికార సంస్థ

**వ్యవసాయ మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వం**




ఎస్-2, ఎ బ్లాక్, ఎన్ఎఎస్‌సి కాంప్లెక్స్,
దేవ్ ప్రకాష్ శాస్త్రి మార్గ్, న్యూ ఢిల్లీ - 110012

## పరిచయం

మొక్క రకాలు, రైతు హక్కులు, ప్రవర్ధన శాస్త్రవేత్తల హక్కుల (బ్రీడరు హక్కులు) పరిరక్షణకు మరియు కొత్త రకాలను వృద్ధి పరచడానికి అత్యంత ప్రభావవంతమైన హక్కుల పరిరక్షణవ్యవస్థ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. దీని వల్ల సరికొత్త రకాలను వృద్ధి పరచడం, సంరక్షించడం మరియు కొత్త వంగడాల అభివృద్ధికై జన్యుపరంగా భిన్నమైన రకాలు (జన్యుసంపద) లభించేలా చూడటంలో పాలుపంచుకొన్న రైతుల సేవలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత ప్రభుత్వం "మొక్క రకాల మరియు రైతు హక్కుల పరిరక్షణచట్టం – 2001" (PPV & FR Act –2001) ను అనే ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం 1978లో అంతర్జాతీయ సంఘాలు రూపొందించిన మొక్క రకాల పరిరక్షణచట్టం (UPOV – 1978) ను ధృవపరుస్తూనే, భారతదేశంలోని ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగాలలోని ప్రవర్ధన శాస్త్రవేత్తల మరియు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని అవసరమైన సౌలభ్యాలను ఏర్పరిచింది. ఈ చట్టం వాణిజ్య పరంగా ప్రవర్ధనం చేసే శాస్త్రవేత్తల మరియు రైతుల సేవలను గుర్తించడమే కాక, వాణిజ్య, పరమైన మేధోసంబంధ ఆస్తి హక్కుల చట్టం (TRIPs), ఆచరణకు అనువుగానూ, ప్రభుత్వ ప్రయివేటు రంగాలలోని పరిశోధనా సంస్థలు, రైతుల యొక్క సామాజిక–ఆర్థిక అవసరాలను దృష్టిలోనుంచుకొని రూపొందించబడింది.

ఈ చట్టం సమర్థవంతంగా పనిచేయడానికి భారత ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో "మొక్క రకాల పరిరక్షణమరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ" (PPV & FRA) ను 11 నవంబర్, 2005 తేదీ నాడు స్థాపించింది. ఈ సంస్థ అధ్యక్షుడే ముఖ్య కార్యనిర్వాహకునిగా వ్యవహరిస్తారు. అధ్యక్షుడే కాక ఇంకా 15 మంది సభ్యులతో ఈ సంస్థ పాలక మండలి ఏర్పాటు గావింపబడింది. వీరిలో వివిధ ప్రభుత్వ విభాగాలు/మంత్రిత్వ శాఖలకు చెందిన పదవిరీత్యా అధికారులు ఎనిమిది మంది, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయాలు/రాష్ట్ర ప్రభుత్వాల నుండి ముగ్గురు, రైతు ప్రతినిధి ఒకరు గిరిజన తెగల నుండి ఒకరు, విత్తన పరిశ్రమ నుండి ఒకరు మరియు వ్యవసాయ సంబంధ మహిళా సంస్థల నుండి ఒకరు భారత ప్రభుత్వం చేత నియమించబడతారు, రిజిస్ట్రార్ జనరల్ ఈ ప్రాధికార సంస్థకు కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తారు.

## ప్రాధికార చట్టం ముఖ్య ఉద్దేశాలు

1. మొక్క రకాల పరిరక్షణ, రైతు మరియు ప్రవర్ధన శాస్త్రవేత్తల హక్కులు కాపాడటం, కొత్త వంగడాల అభివృద్ధిని ప్రోత్సహించడం కొరకు ఒక సమగ్ర ప్రభావశీల వ్యవస్థను ఏర్పర్చటం.
2. కొత్త రకాల అభివృద్ధికై జన్యుపరంగా భిన్నమైన రకాలు (జన్యు సంపద) ను అందించి, వాటిని సంరక్షించి అభివృద్ధి పరిచిన రైతుల సేవలను గుర్తించడం మరియు వారి హక్కులను కాపాడటం.
3. దేశంలో వ్యవసాయాభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రవర్ధన శాస్త్ర వేత్తల హక్కులను కాపాడటం, కొత్త వంగడాల అభివృద్ధి దిశగా ప్రభుత్వ మరియు ప్రయివేటు పరిశోధన మరియు అభివృద్ధి సంస్థలకు ఉద్దీపన కలిగించటం.
4. విత్తన పరిశ్రమల అభివృద్ధికి దోహదపడటం తద్వారా రైతులకు అతి నాణ్యమైన విత్తనాలు / నారు అందించటం.

## ప్రాధికార సంస్థ సాధారణ విధులు

- కొత్త రకాలు / వంగడాలు, అవసరార్థం ఉత్పత్తి కావింపబడిన ప్రత్యేక రకాలు (EDV) మరియు ప్రస్తుతం వినియోగంలో ఉన్న రకాలను నమోదు చేయడం.
- కొత్త రకాల కొరకు అవసరమైన ప్రత్యేకత, సారూప్యత మరియు స్థిరత్వపు పరీక్ష (డస్ పరీక్ష) నిర్వహించడానికి ప్రత్యేక విధి విధానాలు రూపొందించడం.
- నమోదు కాబడిన రకాల గురించి వివరాలు సమగ్రంగా సేకరించడం, క్రోడీకరించి భద్ర పరచడం.
- పై వివరాలను తప్పనిసరిగా క్రమానుసార జాబితాలో ఉంచడం.
- రైతు రకాల వివరాలను విడిగా క్రమానుసార జాబితాలో, వివరణపట్టికతో సహా పేర్కొనటం మరియు భద్రపరచడం.
- జన్యుపరంగా భిన్నమైన రకాలు, ఆర్థికంగా లాభసాటి రకాలు మరియు వాటి వృద్ధికి కారణమైన రకాలు మాతృక రకాలు (పేరెంటల్ లైన్స్) వంటి మొక్క రకాలను భద్రపరిచిన, అభివృద్ధి పరిచిన, పరిరక్షించిన, కాపాడుతున్న రైతులను లేదా రైతు సమూహాలను, మరీ ముఖ్యంగా గిరిజన రైతులు మరియు కుగ్రామ రైతులను గుర్తించడం మరియు సత్కరించడం.
- మొక్క రకాలకు చెందిన సమస్త వివరాలతో జాతీయస్థాయిలో ఒక "నమోదు పుస్తకం"గా చేసి దానిని నిర్వహించడం.
- జాతీయ జన్యు బ్యాంక్ (నేషనల్ జీన్ బ్యాంక్) అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం.

## చట్టంతో లభించే హక్కులు

**ప్రవర్ధన శాస్త్రవేత్తల హక్కులు** : (బ్రీడర్ హక్కులు) : వీరు పరిరక్షింపబడిన రకాలను ఉత్పత్తి చేయడం, అమ్మడం, పంపిణీ చేయడం, ఎగుమతి లేదా దిగుమతి చేసుకోవడం చేయవచ్చు. వీరు తమ తరపున ప్రతినిధులను/అనుమతి పత్రం కలిగిన వారిని నియమించుకోవచ్చు. తమ హక్కులకు భంగం కలిగిందని భావిస్తే పౌర సంబంధ వ్యాజ్యం ద్వారా న్యాయం పొందవచ్చు.

**పరిశోధకుల హక్కులు** : పరిశోధకులు ఈ ప్రాధికార సంస్థలో నమోదు కాబడిన రకాలను వారి పరిశోధనకై వినియోగించుకోవచ్చు. ఇది వేరొక కొత్తరకం వృద్ధి చేయడానికి ప్రాథమిక వనరుగా మాత్రమే వినియోగించాలి. మళ్ళీ మళ్ళీ వినియోగించడానికి సంబంధిత హక్కుదారుల నుండి / సంస్థ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

### రైతుల హక్కులు

- వీరికి కూడా ప్రవర్ధన శాస్త్ర వేత్తలకు లభించే హక్కులన్నీ లభిస్తాయి.
- రైతు రకాలను ప్రస్తుతం వాడకంలో ఉన్న రకాలుగా కూడా నమోదు చేయవచ్చు.
- ప్రతీరైతు తమ క్షేత్ర–ఉత్పత్తులను అంటే విత్తనంతో సహా, ఈ చట్టం అమలులోకి రాని సమయంలో వలె, దాచుకోవచ్చు, వాడకోవచ్చు, నాటుకోవచ్చు, పరస్పర మార్పిడి చేసుకోవచ్చు, పంచుకోవచ్చు లేదా అమ్ముకోవచ్చు. కానీ ఈ చట్టం ద్వారా రక్షణకల్పించబడిన రకం పేరు గానీ / బ్రాండ్ గానీ ఉపయోగించకూడదు.
- రైతులు జన్యుపరంగా భిన్నమైన రకాలను కాపాడటం, ఆర్థికంగా లాభం కలగజేసే రకాలు, మాతృత రకాలు (పేరెంటల్ లైన్స్), వృద్ధి పరచడం మరియు భద్రపరచడంవల్ల గుర్తింపుకి సత్కారానికి అర్హులు.
- రైతులు ఈ చట్టంలోని సెక్షన్ 39(2) ప్రకారం ఏ రకమైనా సంతృప్తికరంగా ప్రదర్శన చేయనట్లయితే నష్టపరిహారం కోరే హక్కు వుంది.
- రైతులు తమ హక్కుల పరిరక్షణకొరకు ప్రాధికార సంస్థను / రిజిస్ట్రార్ లేదా న్యాయస్థానంను ఆశ్రయించినప్పుడు ఏవిధమైన రుసుము చెల్లించవసరం లేదు.

## నమోదు పర్చడం (రిజిస్ట్రేషన్)

| | |
|---|---|
| ఒక రకాన్ని ప్రాధికార సంస్థలో నమోదు చేయించడానికి పూర్వం దానికి సంబంధించిన ప్రత్యేకత, సారూప్యత మరియు స్థిరత్వపు పరీక్ష (డస్ పరీక్ష) జరిపి వాటి వివరాలు తప్పనిసరిగా పొందుపర్చాలి. నమోదుకు అర్హమైన పంటల వివరాలు, వాటి జాతి, ప్రజాతి వివరాలను కేంద్ర ప్రభుత్వం తన అధికార రాజపత్రంలో ప్రచురిస్తుంది.<br>ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం 54 పంట రకాలు నమోదు వివరాలపై ప్రకటన చేసింది. ప్రతీపంటకు డస్ పరీక్ష కొరకు ప్రత్యేకంగా విధివిధానాలు అభివృద్ధి చేయబడినవి. వీటిలో గోధుమ, వరి, మొక్క జొన్న, జొన్న, సజ్జ, శనగ, మినుము, పెసర, కంది, బఠాణీ, రాజ్‌మా, పత్తి, జనపనార, చెరకు, అల్లం, పసుపు, ఆవాలు, పొద్దుతిరుగుడు, కుసుమ, ఆముదము, నువ్వులు, వేరుశనగ, సోయాచిక్కుడు, యాలకులు, గులాబీ, చామంతి, మామిడి, బంగాళదుంప, వంకాయ, టమాటో, బెండ, కాలిఫ్లవర్, కాబేజీ, ఉల్లి, వెల్లుల్లి, పుదీనా, బ్రహ్మి (సరస్వతి ఆకు) మొదలైనవి కలవు. | **ప్రాధికార సంస్థ ఆంగ్ల ప్రచురణలు**<br>• ప్లాంట్ వెరైటీ జర్నల్ ఆఫ్ ఇండియా – పత్రిక<br>• డస్ పరీక్ష విధి విధానాలు<br>• టెక్నికల్ బులిటిన్<br>• జీన్ బ్యాంకు మాన్యువల్<br>• ఆగ్రో బయోడైవర్సిటీ – హాట్‌స్పాట్స్ (2 సంపుటాలు)<br>• సీడ్ సస్టైనెన్స్ (సి.డి)<br>• వార్షిక నివేదికలు |

## నమోదు రుసుము వివరాలు (రిజిస్ట్రేషన్ ఫీజు)

ప్రాధికార సంస్థలో ఒక రకమును నమోదు చేయాలంటే చెల్లించాల్సిన రుసుము వివరాలు పట్టికలో ఇవ్వబడ్డాయి.

| సం. | వివరము | రుసుము |
|---|---|---|
| 1. | వాడుకలో ఉన్న రకానికి (సెక్షన్ 5/విత్తన చట్టం – 1966 క్రింద ప్రకటించబడిన వాటికి) | రూ.1000/- |
| 2. | కొత్త రకాలు/అవసరార్థం ఉత్పత్తి చేయబడిన ప్రత్యేక రకాలు (EDVs) | వ్యక్తిగతం : రూ.5000/-<br>విద్యా సంబంధ సంస్థలు : రూ.7000/-<br>వాణిజ్య సంబంధ సంస్థలు : రూ.10,000/- |
| 3. | వాడుకలోని రకాలు (సాధారణఅవగాహన ఉన్న రకాలు) (VCK) | వ్యక్తిగతం : రూ. 2000/-<br>విద్యా సంబంధ సంస్థలు : రూ. 3000/-<br>వాణిజ్య సంబంధ సంస్థలు : రూ. 5000/- |

## డస్ పరీక్షా కేంద్రాలు

వేర్వేరు పంటల కొరకు ప్రత్యేకంగా 52 డస్ పరీక్ష కేంద్రాలను ప్రాధికార సంస్థ ప్రారంభించింది. గుర్తించబడిన లేదా ఎన్నిక చేయబడిన రకాలను వృద్ధి పరచడం, డస్ విధివిధానాలకనుగుణంగా వాటి లక్షణాలను, ప్రత్యేకతలను క్రోడీకరించడం, వాటి వివరాలను భద్రపరచడం ఈ కేంద్రాల ముఖ్యోద్దేశము. డస్ పరీక్షా కేంద్రాల గురించి పూర్తి వివరాలు ప్రాధికార సంస్థ వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

## ప్లాంట్ వెరైటీ జర్నల్ ఆఫ్ ఇండియా

ఇది ప్రాధికార సంస్థ ప్రచురించే అధికారిక మాసపత్రిక. ఇది ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో ప్రచురిత మవుతుంది. ఈ పత్రిక ప్రతి నెలా మొదటి వారంలో పాఠకులకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. దీనికి భారత ప్రభుత్వపు రాజపత్రంతో సమానహోదా రెగ్యులేషన్ చట్టం – 2006 ద్వారా కల్పించబడింది. నమోదు కాబడిన రకాల సమగ్ర సమాచారం (పాస్‌పోర్ట్ డేటా), డస్ పరీక్షా విధివిధానాలు, నమోదు ధృవపత్రం